విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : విద్యుత్తు ఎంతో విలువైనదని వృధా కాకుండా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుపుకుంటున్నామన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా చేయవచ్చని, సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడుకోవాలని, తద్వారా 60 శాతం పైగా విద్యుత్తును ఆదా చేసుకోవచ్చన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు రిమోట్‌తో ఆపి స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. నేటి సత్ సంకల్పం రేపటి వెలుగులకు సాకారం అవుతుందన్నారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టార్లు కలిగిన గృహోపకరణాలను వినియోగించి 30% కరెంటుబిల్లు, ఇంధనం ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టి విద్యుత్ పొదుపును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవో ఎం వాణి, సి పి డి సి ఎల్ భాస్కరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలపై శ్రద్ధ వహించాలి

స్పందన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో శ్రద్ధ వహించి పరిష్కరించాలని కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి లతో కలిసి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా విని సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డ్వామా పిడిలు పిఎస్ ఆర్ ప్రసాద్, సూర్యనారాయణ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, డిపిఓ నాగేశ్వర్ నాయక్,ముడావిసి రాజ్యలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించిన యర్రగుంట్ల

విశాలాంధ్ర-గన్నవరం : తుది శ్వాసవరకు కమ్యూనిస్టు పార్టీ కోసం యర్రగుంట్ల నాగరాజు పనిచేశారని, హనుమాన్‌సుగర్ ఫ్యాక్టరీలో చేస్తూ కమ్యూనిస్టుపార్టీ బలోపేతానికి కృషి చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి టి తాతయ్య అన్నారు. మండలంలోని తెల్లప్రోలు గ్రామంలో సోమవారం సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి శనగల సుబ్బారెడ్డి అధ్యక్షతన వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు యర్రగుంట్ల నాగరాజు సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ నాగరాజు కుమారుడు నాన్న తెలుగుదేశం చైతన్య రథం అన్నప్పుడు నాగరాజు నేను జీవించిన కాలం కమ్యూనిస్టు పార్టీలో ఉంటానని చెప్పటం నాగరాజుకు ఉన్న పార్టీ అభిమానం అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ మాట్లాడుతూ గన్నవరం ఇన్‌ఛార్జిగా ఉన్నప్పుడు నాగార్జునతో పరిచయం అన్నారు. తెల్లప్రోలు గ్రామ సభ్యుడు నుండి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా నాగరాజు ఎదిగాడని అన్నారు. రైతు సంఘం నాయకులు ఉక్కమాల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నాగరాజు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసేవాడని అన్నారు. గ్రామ శాఖ కార్యదర్శి తెల్లప్రోలు గ్రామంలో శనగల సుబ్బారెడ్డి అనుచరుడు గుర్తింపు పొందాడని అన్నారు. హనుమాన్‌సుగర్ ఫ్యాక్టరీలో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసారడని అన్నారు. ఆయన మృతి సీపీఐ తెల్లప్రోలు గ్రామ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి పిచ్చయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, మంచికంటి సాంబయ్య, బండారు లక్ష్మయ్య, బాబూరావు, కట్టవరపు విజయరావు, టి శివరామ కృష్ణ, సి హెచ్ భవాని ప్రసాద్, ఆర్ రాజేష్, సిహెచ్ వెంకటేశ్వరావు, కె బెనర్జీ, సీపీఎం నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి, కుటంబ సభ్యులు పాల్గొన్నారు. తొలుత నాగరాజు చిత్రపటానికి పులపాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు
న్యాయం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్డునపడ్డ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ అన్నారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో సోమవారం నిరసన చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులతో మూతపడ్డ అగ్రిగోల్డ్ సంస్థ ఖాతాదారులకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవడంలో మేనమేషాలు లెక్కిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి బాధితులకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గగన్, సంఘ నాయకులు దాసు, ఏడుకొండలు, పెడన, బంటుమిల్లి, గూడూరు, చల్లపల్లి, అవనిగడ్డ, కోడూరు, నాగా యలంక గ్రామాల నుండి అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

పాల ఉత్పత్తి పెంచేందుకు కృషి

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో పాల ఉత్పత్తిని పెంపుదల చేసి పాల సొసైటీలను బలోపేతం చేయడానికి పాడి గేదెలను రుణాల ద్వారా అందించడానికి కృషి సలుపుతానని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు స్పష్టం చేశారు. మొవ్వ మండలం పెడసనగల్లు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సహాయక సంఘం ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో యూనియన్ 67 మంది రైతులకు విడుదలైన రూ.87,811 ప్రోత్సాహక బోనస్ పంపిణీ చేశారు. రెండవవిడతగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పాల కేంద్రాలకు రూ.14 కోట్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు. దీనిలో పామర్రు పాలశీతల కేంద్రం కింద రైతులకు రూ.88,42,600కి పది పైసలు చొప్పున బోనస్.గా అందజేస్తున్నామని వెల్లడించారు వెన్న శాతాన్ని బట్టి లీటరు రూ.80 అందజేస్తున్నామని, వెన్న శాతాన్ని వంద రూపాయల వరకు పెంపుదల చేసి చెల్లించేందుకు తన వంతు కృషిసలుపుతానని హామీ ఇచ్చారు. క్షీర బంధు, ఇన్సూరెన్స్.ల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో అత్యధికంగా పాలు పోసి వర్షం మూడు స్థానాల్లో నిలిచినరైతులుపేరం కోటేశ్వరరావు, నన్నపనేని వీరేంద్ర, సిహెచ్ .సత్య సాయినాథ్ లను బోనస్.తోపాటు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు వేమూరి సాయి వెంకటరమణ, చక్రపాణి, ఎంపీటీసీ మట్టా శివ నందిని, మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పోతుల చంద్రహాస్, కృష్ణాజిల్లా తెలుగు రైతు నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ రాయవరపు అరుణ్ కుమార్, పామర్రు పాలశీతల కేంద్రం మేనేజర్ సిహెచ్ గోపీనాథ్, రూట్ సూపర్వైజర్ కైలా రమేష్, సెక్రెటరీ శ్రీనివాసరావు, టెస్టరు యేసునాథం, కేంద్రాల అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నాయకుల అరెస్టుకు సీపీఐ ఖండన

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : స్థానిక ప్రజా సమస్యలపై పోరాడుతున్న అఖిలపక్ష నాయకులను అరెస్టు చేయటాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నాయకుల అక్రమ అరెస్టు ప్రభుత్వ పతనానికి నాంది అవుతుందని హెచ్చరించారు. స్థానిక రాజాగారి సెంటర్‌లో డివైడర్ క్రాస్ చేసే మార్గాన్ని బారికేడ్లతో మూసివేయటంపై అఖిలపక్ష నాయకులు సోమవారం ఆందోళనకు దిగారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఉన్న బారికేడ్ల వల్ల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, గర్భిణీలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం తో దిక్కు తోచని స్థితిలో వాటిని తొలగించటం జరిగిందన్నారు. దారికి అడ్డంగా ఉన్న బారికెట్లను తొలగించారని చెప్పారు. పోలీసులు ఆందోళనకు దిగిన అఖిలపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దారుణం అన్నారు. అరెస్టు చేసిన సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, టీడీపీ నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, పివి ఫణి కుమార్, జనసేన నాయకులు బండి రామకృష్ణ, కొట్టే వెంకటరావు, గడ్డం రాజు, గల్లా తిమోతి, పినిశెట్టి కుమారిలను తక్షణం విడుదల చేయాలని తాతయ్య డిమాండ్ చేశారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-కూచిపూడి : యద్దనపూడిలో మార్చి 28న ప్రధాన రహదారి పక్కన గల లింగమనేని ప్రమీలఇంటిలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బంగారం మెరుగుపెడతామని మాయమాటలు చెప్పి బంగారంతో ఉడాయించిన సంఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ పి జాషువా ఆదేశాలతో రెండు బృందా లుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం లో డీఎస్పీ పి.శ్రీకాంత్ వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికిచెందిన దీపక్‌కుమార్, జగన్నాథ్ షాలను బార్లపూడి రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద ఉన్నారన్న సమాచారంతో అరెస్ట్ చేశారు. బీహార్‌కి చెందినవీరు విజయవాడలో ఒక లాడ్జిలో అద్దెకిదిగి బైక్‌ను కొనుగోలు చేసి దానిపై తిరుగుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో తిరుగుతూ ఊరిచివరగా గల ఇళ్లను ఎంచుకొని చోరీలు చేస్తున్నారన్నారు. కూచిపూడి, పామర్రు, గన్నవరం, విజయవాడ రెండవ టౌను, ఇబ్రహీంపట్నం, కోనసీమ జిల్లాలోని ముమ్మిడివరం నేరం చేసినట్టు వెలుగు చూశాయని వివరించారు. రూ. 15 లక్షల విలువైన సుమారు 253 గ్రాముల బంగారు ఆభరణాలు, బైక్, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, గతంలో అమలాపురం, రామచంద్రాపురం, హైదరాబాదులలో కూడా కేసులు ఉన్నాయని అన్నారు. ఈ కేసులో పామర్రు సీఐ వి సుభాకర్, కూచిపూడి ఎస్ఐ డి సందీప్, కానిస్టేబుల్స్ కే ఎన్ శివాజీ, బి గోపిరాజు, ఎస్ నరసింహారావు, షేక్ బాజీ, పి శేషుకుమార్‌లను అభినందించి రివార్డులు అందజేశారు.

న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి : సుధాకర్‌రావు

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ మరియు మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ ఈ సుధాకర్ రావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మైనార్టీస్ రైట్ డే ను పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ పేదలు, మానసిక, శారీరక దివ్యాంగులు, మహిళలు చిన్నారులు మైనార్టీ తదితర అర్హులైన వారు మండల న్యాయ సేవా సాధికార కమిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చు అని అన్నారు. అనంతరం పలు చట్టాల గురించి వారికి వివరించారు. దేశంలో మైనార్టీలు వారికున్న హక్కుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాళ్ల శ్యాంబాబు, ఈవీఎస్ రాయుడు, కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్రావు, బి దేవ జయరాజు తదితరులు ఉన్నారు.

అంగన్వాడీలను అణచేదిశగా జగన్ ఎత్తుగడ

విశాలాంధ్ర-మచిలీపట్నం : గత ఏడు రోజులుగా రాష్ట్రంలో అంగన్వాడీల చేస్తున్న సమ్మెకు మద్దతుగా కృష్ణాజిల్లా అంగన్వాడి విభాగ అధ్యక్షురాలు పొదిలి లలిత ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నం పార్లమెంటు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకల నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్వాడిలపై కక్ష గట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరంకుశ, పెట్టుబడిదారీ విధానాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ డిమాండ్లను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నుండి సంపూర్ణ మద్దతు మీకు ఇస్తామని ఆయన అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ద్వాక్రా అంగన్వాడి అధ్యక్షురాలు పొదిలి లలిత మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి అక్కా చెల్లెమ్మలు అంటూ వారిని నట్టేట ముంచాడని అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి ప్రధాన కార్యదర్శి అన్నవరపు శివ పార్వతి, అధికార ప్రతినిధి బుస్సే సరితా దేవి,తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన రైతులు

యువగళం-నవశకం బహిరంగ సభకు రైతులు భారీగా తరలిరావాలని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ. నారాయణరావు అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుండి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనాయకుడు ప్రారంభించిన యువగళం రాష్ట్రం లోని అన్ని జిల్లాలో దిగ్విజయంగా పూర్తాయి ఈ నెల 20వ తారీకున విజయనగరం జిల్లా పోలేపల్లి గ్రామంలో ముగింపు సభ ఏర్పాటు చేసారన్నారు. ఈ నెల 20వ తరీఖున విజయనగరం పోలేపల్లిలో జరుగుతున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు, యువకులు, మహిళలు, అందరు పాల్గొనలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు, కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, యార్లగడ్డ సీతారామయ్య, రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో
రూ.4.62 కోట్ల అభివృద్ధి పనులు

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలకు దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. దేవస్థానం నిధులు రూ.2 కోట్లతో చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్, విశ్రాంత గదుల నిర్మాణాలకు మంత్రి సత్యనారాయణ భూమి పూజ, శంకుస్థాపన చేశారు. దేవాదాయశాఖ సిజిఎఫ్ నిధులు కోటి రూపాయలు, దేవస్థానం నిధులు రూ.50 లక్షలతో చేపట్టిన కోనేరు పుష్కరిణి అభివృద్ధి పనులను వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. 40 లక్షలతో నిర్మించిన అన్నదానం సత్రంను, 12 లక్షలతో జాతీయ రహదారి న ండి మోపిదేవి దేవాలయానికి వచ్చే రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన స్వాగత ద్వారంలను మంత్రి ప్రారంభించారు. దేవస్థానంకు విచ్చేయు "భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో రూ.40 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్టెయిన్లెస్ స్టీల్ క్యూలైన్ల నిర్మాణ పనుల శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషన్ విజయరాజు, జిల్లా సహాయ కమిషనర్ శాంతికుమారి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

V.V. INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521356 , Krishna Dist., A.P.
Ph. 08674-274649, 9542894455; www.vvipsgudlavalleru.ac.in

Notification for Admission into 1st B.Pharmacy under Spot Admissions & Category-B for the Academic Year 2023-24

Applications for admission into 1st Year B.Pharmacy course under Category-B Admissions may be obtained from the college office or downloaded from www.vvipsgudlavalleru.ac.in or collected from the college office from 20th to 27th December, 2023.

Spot admission to the vacant seats in 1st B.Pharmacy will be conducted on 21-12-2023 at 10.00 A.M. As per guidelines of the Convener APEAPCET-2023.

VVIPS/Advt./2023, dt. 18-12-2023. Secretary & Correspondent

NRI COLLEGE OF PHARMACY
Approved by PCI & Affiliated to JNTUK, KAKINADA
Pothavarappadu (V), Agiripalli (M), Eluru (Dt.), A.P., India-521 212, Cell :9394686868
email : nripharmacycollege@gmail.com, website : www.nricp.edu.in

B.PHARMACY (SPOT) ADMISSIONS - CATEGORY - A

A Few seats are available in B.Pharmacy course due to non reported candidates admitted in Final Phase of B.Pharmacy APEAPCET-2023 Counselling. Eligible Interested candidates are hereby informed to attend the Spot Admissions with all Original Certificates, 2 sets of Zerox copies, 5 Photos, along with fee on **20.12.2023** at 10.00 AM in the college campus. Interested candidates cantact the college office for further details. The eligibility and admission will be as per government orders in force

Date : 16/12/2023 R Venkata Rao, Chairman

NRI COLLEGE OF PHARMACY
Approved by PCI & Affiliated to JNTUK, KAKINADA
Pothavarappadu (V), Agiripalli (M), Eluru (Dt.), A.P., India-521 212, Cell :9394686868
email : nripharmacycollege@gmail.com, website : www.nricp.edu.in

ADMISSION NOTIFICATION 2023-2024
('B' Category - B.Pharmacy Seats)

Applications for admission into 1st year B.Pharmacy in the following course under category "B" for the academic year 2023-24 shall be obtained from office or may be downloaded from the college website www.nricp.edu.in

Course & Seats - B.Pharmacy - 30

Filled in applications along with photostat copies of relevant certificates and registration fee of Rs. 1,000/- in cash or by DD in favour of Chairman, NRI College of Pharmacy, shall be submitted in the office from **18/12/2023** to **26/12/2023** at **4.00** P.M. The eligibility and admission will be as per government orders in force

Date : **16/12/2023** Dr. R. VENKATA RAO, Chairman

ఆరోగ్యశ్రీతో పేదలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-కూచిపూడి : పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందాలనే తపనతో ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డిది ఐతే డాక్టర్ వైయస్సార్ఆరోగ్యశ్రీ పరిధిలోకి అధిక సంఖ్యలో రోగ పరీక్షలను చేర్చటమే కాకుండా మరొక అడుగు ముందుకేసి దాని పరిమితిని ఐదు నుంచి పాతిక లక్షల రూపాయల వరకు పెంచి పేదలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి జీర్ణించుకోలేని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు నాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలు తిప్పికొట్టే రోజు దగ్గరలో పడ్డాయని పేర్కొంటూ ఈ నాలుగున్నర సంవత్సరాలలో ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎండిఓ జి సుధాప్రవీణ్, ఈవో పి ఆర్ డి వీర్ల సీతారామరాజు, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్, సి హెచ్ ఓ డి శంకరరావు, కార్యదర్శి ఏడిబిఎల్ ప్రసాద్, పాల్గొన్నారు.

యాక్టు 27ను రద్దు చేయాలి : వెంకటరమణ

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యాక్టు 27, జీవో నెంబర్ 512ను అమలులోనికి తీసుకు వచ్చిందని దీనివల్ల ప్రజల స్థిరాస్తులు కోర్టులో కాకుండ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ట్రిబ్యునల్ ద్వార ప్రజల స్థిరాస్థి హక్కును రాజకీయ కబంధ హస్తలలోకి తీసుకోవడం వల్ల అన్యాయం జరుగుతందని అలాంటి చట్టాని వెంటనే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నూరి వెంకటరత్నం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని కోర్టు సముదాయం వద్ద బార్ అసోసియేషన్, న్యాయవాదుల సంఘం అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలను చేప్పాటారు. ఈ సందర్భంగా న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు టిడిపి, బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ దీక్షలలో న్యాయవాదులు బాజీఖాన్, ఎం.రాజేష్, కిరణ్, రఫీ, రాధకృష్ణ, వీర్యయ, సూర్యరావు, కుటుంబరావు, మద్దతు తెలిపిన నాయకులు టిడిపి రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళి, పట్టణ ప్రధాన కార్యదర్శి పోలసి ఉమామహేశ్వరరావు, పెద్దు వీరభద్రరావు, వల్లభనేని శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, రామదేని వేణుబాబు, దేవాది నాగేశ్వరరావు, దాసు శ్యాంప్రసాద్, దాసరి భాను, అడుసుమిల్లి శ్రీనివాసరావు, మల్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర బ్యూరో- మచిలీపట్నం : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థాని ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల సోమవారం 7వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పని భారం తగ్గించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పని ఒత్తిడిలో అనారోగ్యం పాలవుతున్నారని, పని గంటలు తగ్గించి వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల యూనియన్ కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ గగన్ కార్యకర్తలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీ కార్యకర్తల జిల్లా నాయకురాలు రమ సంఘీభావం వ్యక్తం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం స్పందించేవరకు ఆందోళన విరమించం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అంగన్‌వాడీల ఆందోళనలు సోమవారం 7వ రోజూ కొనసాగాయి. బంటుమిల్లి బస్ స్టాండ్ సెంటరులో మానవహారం నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.ప్రభుత్వం స్పందించేవరకు ఆందోళన విరమించబోమని హెచ్చరించారు. సిఐటీయు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు ,రైతుసంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

7వ రోజుకు చేరిన అంగన్వాడి సిబ్బంది సమ్మె.

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వం అంగన్వాడీ సిబ్బంది న్యాయమైన కోరికలు తీర్చడానికి మీనమేషాలు లెక్కబెడుతూ కొనసాగిస్తున్న సాచివేత ధోరణిని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమాదేవి తప్పుపట్టారు. ఆమె సోమవారం మొవ్వ ప్రాజెక్టు వద్ద నిరసన దీక్ష చేస్తున్న అంగన్వాడి శిబిరాన్ని సందర్శించిసిబ్బందిని ఉద్దేశించిప్రసంగించారు.

గంతలు కట్టుకొని నిరసన

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవారం సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ నిరసన సమ్మె 7 వ రోజున సోమవారం కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెల కోసం గత ఏడూ రోజులుగా చేస్తున్న పోరాటం ప్రభుత్వం చదలేకపోతుందని గుడ్డు ప్రభుత్వానికి గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటీయు కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరవు, మండల కార్యదర్శి తాతాబాయ్, ఉంగుటూరు కార్యదర్శి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

సుబ్బరాయుడి సేవలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సోమవారం ఉదయం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో వారిని సత్కరించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్బాబు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను మంత్రికి అందజేశారు. కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక తదితరులు వారి వెంట ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టులో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలంటూ ఆ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మొవ్వ మండలంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత మూడు నెలల నుంచి పంపిణీ చేయాల్సిన జీతాలను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం నుంచి ప్రారంభించిన పెన్ డౌన్ కార్యక్రమం లో భాగంగా సోమవారం నాడు కూడా విధులు బహిష్కరించి ప్లే కార్డ్స్ తో ప్రదర్శన నిర్వహించారు. ప్రతినెలా ఒకటోతారీఖున జీతాలు విడుదల చేయాలని అదే విధంగా బడ్జెట్లో ఒకేసారి నిధులు కేటాయించాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తక్షణమే ఎం.టి.ఎస్. అమలుచేసి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనంతో కూడిన మెడికల్ శలవులను మంజూరు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు ఈపీఎఫ్,ఈఎస్ఐసౌకర్యాలు కల్పించాలని, ఇంటి అద్దె మరియు కరువు భత్యం వసతులు కల్పించాలని, చైల్డ్ కేర్ సేవలు అమలు చేయాలని, పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, గ్రాడ్యుటీ మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం వరకు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి, రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు 20వ తారీకు నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్.సిబ్బంది వెల్లడించారు.

విద్యార్థుల సమస్యలు పట్టని ప్రభుత్వాలు

ఏఐఎస్ఎఫ్ నందిగామ నియోజకవర్గ మహాసభలో దోనేపూడి

విశాలాంధ్ర-నందిగామ : విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు పాలన సాగించే దుస్థితి నేడు ఏర్పడిందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. సోమవారం స్థానిక రైతుపేట చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నందిగామ నియోజకవర్గ మహాసభ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పతాక ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సభలో శంకర్ ప్రసంగిస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థుల్లో మత తత్వాన్ని బోధించే పరిస్థితిలో ఏర్పడ్డాయి అని విద్యార్థుల సమస్యలు పట్టని అటువంటి పాలకులను సాగనంపాలని విద్యార్థులకు తెలియజేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నాశనం చేశాయని నాడు-నేడు పేరుతో రంగులు వేసి బిల్లులు చేసుకోవడం కాదని విద్యార్థులకు పాఠాలు బోధించే టీచర్లు ఎక్కడ? అని ప్రశ్నించారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల దుస్థితి వర్ణనాతీతం అన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దారుణమని, పెరిగిన నిత్యవసర ధరల దృష్ట్యా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందే పద్ధతిలో భోజనం అందించాలని కోరారు. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి అరుణ్ కుమార్ మాట్లాడగా ఏఐవైఎఫ్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి హనుమంతు రావు,వీరయ్య, చామంతి, రామక్రిష్ణ, కాజా వలి,పుల్లారావు, బిలాల్‌లతోపాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు

వేల కోట్ల ఖర్చు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేద, మధ్య తరగతి ప్రజలెవ్వరూ వైద్యం కోసం అప్పుల పాలవ్వకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు వేలాది రూ.కోట్లు ఖర్చు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కొత్త ఫీచర్లుతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్యక్రమంలో సోమవారం కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2019 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు వివిధ రకాల చికిత్సలు, శస్త్ర చికిత్సలు కోసం రూ.427 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లాకు 5,36,592 కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్డులు పంపిణీతో పాటు మెగా డ్రైవ్ ద్వారా ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం.విష్ణువర్ధన్, వీ.శ్రీనివాసరావు, నగర మేయర్ భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, శ్రీశైలజారెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త సుమన్, డీఎం అండ్ హెచ్‌వో సుహాసినీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నిరుద్యోగ వయోపరిమితి 44 ఏళ్లకు పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ : ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగ వయోపరిమితి 44 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు రాజేష్, తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా నాయకులు నాగూర్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జోసఫ్ పీటర్, ఐసా ఎన్టీఆర్ జిల్లా నాయకులు మహేష్ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్‌గా నోటిఫికేషన్ ఇవ్వకపోవడం వల్ల నిరుద్యోగుల వయోపరిమితి మించి శాశ్వత నిరుద్యోగులు మారుతున్న నేపథ్యంలో 42 నుంచి 44 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల వయోపరిమితి పెంచడం వల్ల లక్షలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ అంశాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. గత ఆరు సంవత్సరాల నుంచి ఉపాధ్యాయ పోస్టులకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాకపోవడం బీఈడీ టీటీడీ చదివిన నిరుద్యోగులకు తీవ్ర నిరాశ గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 50వేల ఉపాధ్యాయ పోస్టు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంజనీరింగ్ ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలు వేలాదిగా ఖాళీగా ఉన్న వాటిని భర్తీపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల శ్వేత పత్రం విడుదల చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వాలంటీర్ల సహకారంతో రాష్ట్రంలో ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారో తెలపాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం మార్గాలు వెతకుండా రాష్ట్రంలో చదువుకున్న వాళ్ళు ఎక్కువ అవుతున్నారు అందుకోసమే నిరుద్యోగం పెరుగుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో నిరుద్యోగ భృతికి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, షేక్ సుభాని, మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, తెలుగుత నాయకులు రాజు, సుభానీ మోహన్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ సేఫ్టీ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లోని ముగ్గురు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను ప్రకటించగా వాటిని జీఎం అరుణ్ కుమార్ జైన్ ఉద్యోగులకు అందజేశారు.సోమవారం వర్చువల్ సేఫ్టీ మీటింగ్‌లో రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్‌ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. జీఎం సమయపాలన, సరుకు రవాణా లోడింగ్ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు. అనంతరం డివిజన్‌లో సేఫ్టీ అవార్డులను పొందిన వారిని అభినందించారు. రైలు ప్రయాణాల విధుల్లో అసాధారణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతిచోట భద్రతా అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డు పొందిన వారిలో రాజమండ్రి ఆపరేటింగ్ విభాగనికి చెందిన జె.భీమయ్య గూడ్సు మేనేజర్ గత నెల 13న గుణదల స్టేషన్ దాటుతుండగా గూడ్సు రైలు నుండి శబ్దాలు వస్తుండటంతో గమనించి అధికారులకు సమాచారం అందించారు. విజయవాడ స్టేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ విభాగంలో ట్రాలీ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న పి.సనత్‌కుమార్ గత నెల 21న ఒంగోలు సెక్షన్‌లో స్విచ్ ఎక్స్ ఎక్స్‌పాన్షన్ వద్ద టంగ్ రైల్ ట్రాక్ పగుళ్ళు ఇచ్చి ఉండటం గమనించి రైలు ప్రమాదం జరగకుండా కాపాడినందుకు అవార్డు అందుకున్నారు. గుడివాడ సెక్షన్‌లో ట్రాక్ మెయింటెయినర్(3)గా గత నెల 10న ఇందుపల్లి-గుడివాడ సెక్షన్‌లో విధులు విధులు నిర్వహిస్తుంగారైల్ ట్రాక్ పగుళ్ళ ఇచ్చి ఉండటం గమనించి రైలు ప్రమాదం జరగకుండా కాపాడినందుకు అవార్డు అందుకున్నారు.

సంపూర్ణ పోషణ మెనూ రేట్లు పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ(తిరువూరు) : అంగన్‌వాడీల్లో చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు ఇచ్చే సంపూర్ణ పోషణ మెనూ ధరలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడా కార్యకర్తలు ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 7వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా తిరువూరు తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్ కి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 26 వేల రూపాయల జీతాన్ని పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్ కి ఇచ్చే జీతం కన్నా అధికంగా ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చలేదన్నారు. 2022లో సుప్రీంకోర్టులో అంగన్‌వాడీ వర్కర్లకు ఇచ్చినటువంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. 2017 నుంచి ఇవ్వవలసిన టీఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, అంగన్‌వాడీలకు వేతనంతో కూడిన మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు.

పోలీసు స్పందన 72 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీసు స్పందనకు 72 ఫిర్యాదు అందాయి. ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా ఆదేశాల మేరకు డీసీపీలు విశాల్‌గున్ని, అజిత వేజెండ్ల స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవిలు 21, భార్యభర్తలు, కుటుంబ కలహాలు 10, సివిల్ వివాదాలు 13, వివిధ మోసాలకు 13, ఇంటి అద్దె విషయం 01, ఇతర సమస్యలు 14, మొత్తం 72 ఫిర్యాదు అందుకున్నారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.ఎస్.హెచ్‌లకు ఫోన్ ద్వారా చట్టపరిధిలో సమస్యలను పరిష్కారించాలని ఆదేశాలు జారీ చేశారు.

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీలు సీజ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ నాలుగు లారీలను రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. సోమ వారం విజయవాడ రూరల్ పరిధిలోని కొత్తూరు తాడేపల్లిలో గుట్టుచ ప్పుడు కాకుండా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు రూరల్ తహసీల్దార్ లక్ష్మీ కొత్తూరు తాడేపల్లిలోని నాలుగు గ్రావెల్ లారీలను పట్టుకుని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. మైనింగ్ అధికారులకు రిపోర్ట్ పెట్టారు.

నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు!

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పేకాట శిబిరం పై దాడి చేసి నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన సోమవారం ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కొండపల్లి ఆర్‌సీఎం చర్చీ సమీపంలోని పేకాట శిబిరం పై పోలీసులు దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.9వేలు స్వాధీనం చేసుకున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి...!

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జి.ఆర్.పి హెడ్ కానిస్టేబుల్ పి.పార్థసారధి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు రామవరప్పాడు రైల్వేస్టేషన్ వద్ద ఉన్న రైల్వే ట్రాక్‌ను సుమారు 50 సం॥ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు పట్టా దాటుతుండగా వేగంగా వస్తున్న రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడు 5.6 అడుగులు ఎత్తుతో తెలుపు రంగు కలిగి ఉన్నాడు. శరీరంపై తెలుపు రంగుపై నీలంఛారల ఫ్యూల్‌హ్యాండ్ షర్టు, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. అంతకుమించి అధారాలు లభ్యం కాలేదు. వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని, 9440627544, 8897156153, 0866-2576006 సంప్రదించాలని కోరారు.

ఎనర్జీ ఎంప్లాయిస్‌ను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఈనెల 26 నుండి సచివాలయ కేంద్రంగా సచివాలయ జాబ్ చాట్ ప్రకారమే విధులను నిర్వర్తిస్తామని గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.మల్లికార్జునరెడ్డి తెలిపారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అవినీతి రహితంగా,నేరుగా, త్వరితగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయా లలో 19 శాఖల ఉద్యోగులను నియమించి వారి ద్వార ప్రజలకు మెరుగైనటువంటి సేవలను అందించేందుకు నూతన వ్యవస్థను తీసుకు వచ్చిందని వారన్నారు. అయితే సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని ఒక్క ఎనర్జీ సెక్రటరీలను మాత్రమే విస్మరించి మా బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సచివాలయ వ్యవస్థ మమ్మల్ని సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని లేదా విద్యుత్ సంస్థలోని ఉద్యోగులకు అమలు చేస్తున్న పాత సర్వీస్ రూల్స్ నే అమలు చేసి విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని గత నెల 27 నుండి కార్యాచరణలో భాగంగా ప్రజా ప్రతినిధులకు ఉన్నతాధికారులకు అనేకమార్లు విన్నవించిన ఫలితం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈనెల23 తేదీ లోపల సమస్యలు పరిష్కరించిన పక్షంలో 24న విజయవాడలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అనంతరం 26 నుండి కేవలం సచివాలయం జాబ్ చార్ట్ అమలు చేస్తూ సచివాలయ టైమింగ్ ప్రకారం విధులు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ(ఏపిజెఏసి అమరావి అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు అర్లయ్య,కృష్ణా జిల్లా కన్వీనర్ హేమ కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ అన్వర్, సాంబశివరావు,సాయిరామ్,అశ్వనీకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ ప్రగతికి పునాదులు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : విద్యార్థులు దేశ ప్రగతికి పునాదులని షిరిడి సాయి మందిరం (ముత్యాలంపాడు) గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గౌతమ్ రెడ్డి అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 13 మున్సిపల్ స్కూల్స్ లో పదవ తరగతి చదువుతున్న 1368 మంది విద్యార్థులకు రూ. 1,71,000 పరీక్ష ఫీజులను షిరిడి సాయి మందిరం అందజేసింది. మందిరం గౌరవాధ్యక్షులుగా ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజులను చెక్కు రూపంలో అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రారంభంలో ఒక్క ఏ కె టి పి స్కూల్ తో ప్రారంభించి 13 స్కూల్స్ వరకు పెంచుకుంటూ వచ్చామని అన్నారు. ఈ ఏడాది 18వ సంవత్సరమన్నారు. పరీక్ష ఫీజులు కూడా కట్టలేని స్థితిలో కొంతమంది చదువు కూడా విరమించుకున్నట్లు తెలిసి ఈ విధానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షులు పొన్నలూరి లక్ష్మణరావు, మందిర కార్యదర్శి కుంచనపల్లి రవి, కోశాధికారి మందలపర్తి సత్య శ్రీహరి, శ్రీనివాసరెడ్డి తదితర బాబా వారి భక్తులు, సేవకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్నికల్లో ఓటు వినియోగించేందుకు ఈవీయం లపై రెవిన్యూ సిబ్బంది ఓటర్లకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బత్తినపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఈవీయం లపై అవగాహన కల్పించారు. మండలం డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగులు మీరా పాల్గొన్నారు. ఓటర్లు ఈవీయం ల గురించి తెలుసుకొని, ఎన్నికల్లో ఈవీయం ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లు, రామారావు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు

డిపాజిట్ చేసిన మొత్తం డబ్బులు ఇప్పించండి

విశాలాంధ్ర-విజయవాడ : అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన మొత్తం డబ్బులు ఇప్పించాలని కోరుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తమన న్యాయం చేయాలని కోరారు. రోజువారీ, నెలవారీ, ఫిక్సడు రూపంలో కంపెనీ డిపాజిట్లు సేకరించిందన్నారు. ఇళ్ల స్థలాలు, అపార్టుమెంటులు, వ్యవసాయ భూములను కూడా స్కీమ్‌లుగా పెట్టి విక్రయించిందని తెలిపారు. కుటుంబ అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని లక్షలాది మంది పేద, మధ్య తరగతి, విశ్రాంత ఉద్యోగులు కంపెనీల్లో డిపాజిట్ చేసి మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరభద్రరావు, కమిటీ సభ్యులు కె.రాంబాబు, ఎస్‌కే.షరీఫ్, ఎస్‌కే.సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఇంధన సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : డీఆర్‌ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఇంధన సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డివిజనల్ రైల్వే మేనేజర్(డిఆర్‌ఎం) నరేంద్ర ఎ.పాటిల్ తెలిపారు. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సోమవారం డివిజనల్ కార్యాలయం వద్ద అధికారులు,సిబ్బందితో ఇంధన సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలు ఈనెల 14 నుండి 21వ వరకు ఇంధన పరిరక్షణ వారాన్ని పాటిస్తాయి అన్నారు.శక్తి యొక్క సమర్థవంతమైన వినియోగాన్ని, పునరుద్ధరణ శక్తిని గరిష్ట స్థాయిలో స్వీకరించడాన్ని ప్రోత్సహించడానికి డివిజన్ వ్యాప్తంగా అవగాహన డ్రైవ్‌లు-ప్రచారాలను చేపడుతున్నామన్నారు.ఖర్చు-సమర్థవంతమైన ఇంధన ఉత్పత్తి , వనరుల సంరక్షణ రంగంలో భారతదేశం సాధించిన విజయాలను ప్రదర్శించడం వేడుక యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు.వాతావరణ మార్పులను తగ్గించే దిశగా సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని భవిష్యత్తు కోసం మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు శక్తి సంరక్షణకు అందరు కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్‌ఎంలుడి.శ్రీనివాసరావు(మౌళిక సదుపాయాలు) , ఎమ్.శ్రీకాంత్ (ఆపరేషన్స్) ,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : తుఫాను వలన వరి మిరప పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఈ న్యూమరేషన్ చేసి నష్టపరిహారం రైతులకు అందించాలని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి .రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు తోట మూల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాను వలన నష్టపోయిన రైతులను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పంటలు పరిశీలిస్తుంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో శాసనసభ్యులను, ఇన్చార్జిలను మార్పులు చేస్తున్నట్లు ప్రజలను తప్పుతో దోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ఎడమకాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన వై. పుల్లయ్య చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగళ్ల. వీరారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు డివి. కృష్ణారావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం. రామకృష్ణ, ఇనగంటి. బల రాంబాబు, ఇనగంటి. మధుసూదన్ రావు, వేముల. వెంకటేశ్వరరావు(బాలయ్య), దంతాల. బుచ్చిరామయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో మండల స్థాయిలో హై స్కూల్, యూపీ స్కూల్ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ సోమవారం జరిగింది. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారుచేసి టీవీన ప్రాజెక్టుల్ని డిస్ప్లే చేయటం జరిగింది. వీటిల్లో సెలెక్ట్ అయిన వారిని జిల్లా లెవల్ కు పంపించడం జరుగుతుందనీ మండల విద్యాశాఖ అధికారి బీ. బాలాజీ తెలిపారు. ఉపాధ్యాయులకు కూడా ఈ ఎగ్జిబిషన్ కాంపిటీషన్ పాల్గొనే అవకాశం కల్పించారు. ఉపాధ్యాయుల నుండి ఇద్దరినీ, సింగిల్స్ నుండి ఇద్దరినీ డబల్ స్ నుండి ఇద్దరు విద్యార్థుల్ని మొత్తం మండల నుంచి ఆరుగురిని ఎన్నిక చేసి జిల్లాకి జిల్లాస్థాయి పోటీలకు పంపించటం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నట్లు మండల విద్యాశాఖ అధికారి బీ బాలాజీ తెలిపారు.

కోళ్ల పరిశ్రమ ఏర్పాటుపై ఆర్డీవోకు ఫిర్యాదు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని వేమిరెడ్డిపల్లి శివారు నర్మదానగర్ గ్రామంలో కోళ్ల పరిశ్రమ ఏర్పాటును నిలువరించాలని గ్రామస్తులు సోమవారం తిరువూరు ఆర్డీవో రాజ్యలక్ష్మికి ఫిర్యాదు చేశారు. తమ గ్రామంలో పర్యావరణానికి, వ్యవసాయానికి ఆటంకం కలిగించే విధంగా దీన్ని ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపించారు. కోళ్ల పరిశ్రమ ఏర్పాటుకు ప్రధాన రాజకీయపార్టీల మద్దతు ఉన్నట్లు ఈ సందర్భంగా వారు ఆరోపించారు. గత సోమవారం ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ, నర్మదానగర్ నుంచి మండల కేంద్రమైన విస్సన్నపేట వరకు తాము పాదయాత్ర, ఆందోళన నిర్వహించి, స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం ఇచ్చామన్నారు. డివిజన్ స్థాయిలో అయినా న్యాయం జరగకుంటే తమ ఆందోళనను మరింత తీవ్రం చేస్తామని వారు హెచ్చరించారు.

పరిశ్రమల ఏర్పాటుకు అర్జీలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు పీఎంఈజీపీ పథకం ద్వారా అర్జీలను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకట రమణ తెలిపారు. ఈ పథకం ద్వారా రూ.20లక్షల నుంచి రూ.50లక్షల వరకు నిరుద్యోగ యువతకు రుణావకాశం కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకంలో పదిశాతం పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చే యువతకు రాయితీతో కూడిన రుణావకాశం కల్పించనున్నామన్నారు. ఆసక్తి గల యువత ఇతర వివరాలకు స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : లబ్ధిదారులు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబందిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం అమల్లో జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు.

స్పందన కార్యక్రమంలో 11 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వీఎంసీ అధికారులు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 11 ఫిర్యాదులు వచ్చినట్లు అడిషనల్ కమిషనర్ కె.వి సత్యవతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ పరిధిలోని సమస్యలను కార్పొరేషన్ అధికారులకు అర్జీ రూపంలో సమర్పించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. స్పందనలో ఒక్కసారి వచ్చిన సమస్య మరల తిరిగి రాకుండా ఆయా విభాగాల అధికారులు పరిష్కారం చేపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ కే.శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమీషనర్ వెంకటలక్ష్మి, యూసీడీ పీఓ రోహిణి, ఏడిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SAJJA NAGA VENKATA SAI TEJA SRI (Old Name), W/o. Abdul Rabbani, R/o. 32-34-57, Near SRR College, Beside Masijd, Machavaram, Vijayawada, NTR Dist. - 520 004, A.P. I, declare that I have changed my name as **ABDUL AYESHA BEGUM** (New Name). Hereafter my name is known and called as **ABDUL AYESHA BEGUM.**

KONDAPALLI MUNICIPALITY

'e' Procurement Tender Notice- 2nd call

Tender Notice No: 32M/2023/E1 Dt: 15-12-2023

1. No. of Works	1 No.
2. Total value of Works	Rs. 3,40,000.00
3. Bid Document Download Starting Date	16-12-2023, 11.00 AM
4. Bid Document Download End Date	20-12-2023, 03.30 PM
5. Last Date & Time for Receipt of bids	20-12-2023, 04.00 PM
6. Bid opening Date	20-12-2023, 05.00 PM

Further details can be seen @ 'e' procurement Market Place at "www.tender.apeprocurement. gov.in"

Sd/- Commissioner,
Kondapalli Municipality

విజయవంతంగా ఎన్ఐఐటీ విశ్వవిద్యాలయం విద్యావేత్తల సదస్సు 2వ ఎడిషన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజ్ఞాన సమాజంలోని అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఉన్నత విద్య, అభ్యాసంలో ఆవిష్కరణలను తీసుకురావాలనే లక్ష్యంతో స్థాపించబడిన ఫ్యూచర్ విశ్వవిద్యాలయం, ఎన్ఐఐటీ విశ్వవిద్యాలయం, ఇటీవల విద్యావేత్తల సదస్సు యొక్క రెండో ఎడిషన్‌ను విజయవంతంగా ముగించింది. ఈనెల 17న ఫార్చ్యూన్ మురళీ పార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విజయవాడ, హైదరాబాద్‌లోని పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ఒక అవగాహనతో కూడిన సెషన్‌ను నిర్వహించారు. యూనివర్సిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ గోపాలన్ సదస్సులో విశ్వవిద్యాలయం అందించే వైవిధ్యతను, విద్యావేత్తలను పరిచయం చేశారు.

మార్కెట్లోకి పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూరిష్‌మెంట్ బ్రాండ్ అయిన పారా చూట్ అడ్వాన్స్‌డ్, కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ, పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకువస్తోంది. పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ కోకోనట్ హెయిర్ ఆయిల్ వినియోగదారులకు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కారాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఈ తరహాలో మొట్టమొదటి రకం ఉత్పత్తి కొబ్బరి విశ్వసనీయమైన మంచితనాన్ని ఐదు ప్రత్యేక మూలికలైన ఉసిరి, మందార, అలోవెరా, మెంతి, కరివేపాకు వంటి సుసంపన్నమైన లక్షణాలతో మిళితం చేస్తుంది. ఈ నూతన ఉత్పత్తి శిరోజాలకు అదనపు సంరక్షణను అందిస్తుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్థి పేర్కొన్నారు.

సౌత్ జోన్ స్విమ్మింగ్ ఓవరాల్ ఛాంపియన్ ఎన్టీఆర్ జిల్లా

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఈ నెల 16 నుంచి నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సౌత్ జోన్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో ఎన్టీఆర్ జిల్లా సిమ్మర్లు 231 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నట్లు ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఐ.రమేష్ తెలిపారు. విజేతలకు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం ఓబుల్ రెడ్డి, కృష్ణాజిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కోశాధికారి పి.బాలమురళీకృష్ణ, కృష్ణాజిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డివిడివి భాస్కర్, జింఖానా స్విమ్మింగ్ పూల్ ఇన్చార్జ్ ఎం రాంబాబు, స్విమ్మింగ్ కోచ్ లు ఎం మాల్యాద్రి, లక్ష్మణ్, రఫి లు అభినందనలు తెలిపారు.

శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-గంపలగూడెం : శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సుబ్రహ్మణ్య షష్టి దివ్య కళ్యాణ మహోత్సవం తోటమూల లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. 60 మంది దంపతులు పీటల పైన కూర్చుని స్వామివారికి కన్యాదానం గావించారు. ఉత్తమ వేద పండితులు కేతముక్కల. అజయ్ శాస్త్రి బ్రహ్మోత్సవంలో వేదమంత్రాలతో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి ఊంజల సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభమైన భద్రాచలం పల్లకి పాదయాత్ర

విశాలాంధ్ర-గంపలగూడెం : శ్రీ సత్యాంబకేసర్ గురుస్థాన ఆధ్వర్యంలో భద్రాచలం పల్లకి పాదయాత్ర సోమవారం నాడు మండలంలోని సత్యాల పాడు గ్రామంలో నీ శ్రీ సత్యాంబకేసర్ గురు స్థానం వద్ద ఘనంగా ప్రారంభించారు. ముందుగా శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆంజనేయస్వామి వార్లకు అభిషేకం గావించారు, వేదమంత్రాలతో స్వామివార్లకు ప్రత్యేక అలంకరణలతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం పాదయాత్రకు వచ్చే భక్తులకు మెడలో వస్త్రం వేసి, చేతికి స్వామివారి జెండాను అందజేశారు. అనంతరం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు .అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 300 మంది భక్తులు పాదయాత్ర లో పాల్గొన్నారు. పాదయాత్ర మండలంలోని మేడూరు, తోట మూల, గంపలగూడెం గ్రామాల నుండి తిరువూరు మండలం చింతలపాడుకు పైనమయ్యారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు శ్రీ సత్యాంబకేసర్ గురుస్తాన్ వారు భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా ఈ పల్లకి పాదయాత్ర కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని చూర కుంటున్నారు. పాదయాత్ర కార్యక్రమాన్ని శ్రీ సత్యాంబకేశ్వర గురుస్తాన్ పీఠాధిపతి తోక చిచ్చు. హనుమంత రాజు , ఉప పీఠాధిపతి రామరాజు లు నిర్వహిస్తున్నారు.

వృద్ధులు, వితంతువులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఏసు క్రీస్తు బోధనలతో శాంతి సహనం లభిస్తాయని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మీపురం, చింతలమడ, శ్రీనగర్, పాత మాజేరు, కొడాలి, చల్లపల్లి గ్రామాలకు చెందిన 70 మంది నిరుపేద వృద్ధులు, వితంతువులకు ఐవీఎం సురేష్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు బహుకరించారు. చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఐవీఎం సురేష్ సహాయాన్ని వృద్ధులు, వితంతువులకు అందచేశారు సెమీ క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు ఈఆర్ఈఎం నిర్వాహకులు, ప్రముఖ దైవ సేవకులు పాస్టర్ జీ.ప్రదీప్ కుమార్ ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు సందేశం అందించారు. యువత క్రిస్మస్ గీతాలు ఆలపించారు. చిన్నారులు ఏసు జననం నాటకం ప్రదర్శించారు. దైవ సేవకులు ఏసు క్రీస్తు జననం గురించి వివరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాస్టర్లు పాల్గొన్నారు.

రైతులు పంట నష్ట నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-పెదపారుపూడి: మిచౌంగ్ తుఫాన్ కారణంగా వరి పంట నష్టపోయిన రైతులు మండలంలోని సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయరావు సోమవారం అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏవో మాట్లాడుతూ పంట నమోదు చేసుకునేందుకు పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ మొదట పేజీ, ఫోటోస్టాట్ లు తీసుకొని ఆయా ఆర్ బి కే కేంద్రాలలో వి ఏ ఏ లను సంప్రదించాలని ఆయన రైతులకు సూచించారు. ఇప్పటివరకు 90 శాతం పంట నష్ట నమోదు అయిందని మిగిలిన రైతులు నమోదు చేసుకోవాలని అన్నారు. 19వ తేదీ నుంచి నమోదైన రైతుల వివరాలు ఆయా ఆర్బికేల వద్ద రైతుల కోసం లిస్టులు ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. మండలంలోని రైతులు ఆయా ఆర్ బి కేల వద్ద లిస్టులు చూసుకుని తప్పులను సరి చేసుకోవాలని అన్నారు. మిగిలిన రైతులు త్వరపడి నమోదు చేసుకోవాలని ఏవో సూచించారు ఈనెల 22వ తేదీన ఫైనల్ లిస్టు జిల్లా వ్యవసాయ అధికారి వారికి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది బిందు, సాహితి తదితరులు పాల్గొన్నారు.

చోరగుడిలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర -పమిడిముక్కల: పారిశుద్ధ్య కార్మికులకు చలి నుండి రక్షణకు షేర్ అండ్ కేరింగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.సోమవారం చోరగుడి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు, పేదవారికి చలి నుండి రక్షణకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ట్రస్టు అధ్యక్షులు శీలం రత్నరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి,కె.సుబ్రమణ్యం దినవాహి ప్రసాద్ సీనియర్ పాత్రికేయులు జె.వెంకటప్పయ్య కె.నాగేశ్వర రావు విశ్రాంతి ఉపాధ్యాయులు హాసన్ అహమ్మద్ పి. లక్ష్మీనారాయణ ఎ.శివయ్య పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వీవీపాట్లపై అవగాహన

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎమ్), ఓటర్ వేరిఫియబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్(వివిపాట్)లపై అవగాహన కల్పించేందుకు పలువురికి వాటిపై ఉన్న అపోహలను తొలగించేందుకు గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. చల్లపల్లి మండలం, లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామనగరంలో సోమవారం ఈవీఎంలో ఓటు ఎలా వేయాలి, వేసిన ఓటు అదే గుర్తుకు పడిందా... లేక వేరే గుర్తుకు పడిందా... అనేది వివిపాట్ మిషన్లో ఎలా చెక్ చేసుకోవాలి అనే అంశాలపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి సందేహాలు అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. అధికారులు కూడా ప్రజలకు ఒకటికి రెండుసార్లు వివరించి చెబుతున్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుంచి 2024 జనవరి 20వ తేదీ వరకు 38 రోజులపాటు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, అవనిగడ్డ, నాగయలంక, కోడూరు మొత్తం ఆరు మండలాల్లో దాదాపు అన్ని గ్రామాల్లో నిర్దేశించిన ప్రదేశాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఘంటసాల మండలం పూర్తికాగా ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు చల్లపల్లి మండలంలో, అలాగే మోపిదేవి మండలంలో 26 నుంచి 30వ తేదీ వరకు, అవనిగడ్డ మండలంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు, కోడూరు మండలంలో జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు, నాగాయలంక మండలంలో జనవరి 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు వివరించారు. చల్లపల్లిలో నిర్వహించిన సదస్సులో చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్, రామానగరం వీఆర్ఓ కిరణ్ కుమార్, నాగయలంక తహసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

భవిష్యత్తరాలకు భరోసా జగన్

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: సంక్షేమ పాలకుడిగా పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి భవిష్యత్తరాలకు భరోసాగా నిలుస్తారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. 30 వ డివిజన్ 251వ సచివాలయ పరిధిలో దావు బుచ్చయ్య కాలనీ లోని 232 గడపలను గడపగడపకు మన ప్రభుత్వం పేరిట జరిగిన కార్యక్రమంలో ఆయన సోమవారం సందర్శించారు. డిప్యూటీ మేయర్ శ్రీ శైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జానారెడ్డి ఆయనతో పర్యటించారు. సామాన్య, పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల అవసరాలకనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. శాచ్యురేషన్ విధానం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడంలో సఫలీకృతమైనట్లు వెల్లడించారు. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజాభిప్రాయాలను సేకరించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సచివాలయ వ్యవస్థపై ప్రజల్లో స్పందన బాగుందని తెలిపారు. జగన్ ప్రభుత్వం పై ప్రజలు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగిఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో 175 స్థానాలలో వైసిపి గెలుపు ఖాయమన్నారు. పలువురు కార్పొరేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో పర్యటించారు.

ధనుర్మాస ప్రత్యేక బసు సర్వీసులు

విశాలాంధ్ర-గన్నవరం : ధనుర్మాసం లో ప్రతి శనివారం ఒకే రోజు ద్వారకాతిరుమల లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ని, వాడపల్లి లో శ్రీ వేంకటేశ్వర స్వామి ని మరియు అన్నవరం లో శ్రీ సత్యనారాయణ స్వామి నీ దర్శించుకునే అవకాశం. గన్నవరం డిపో నుండి ప్రతి శనివారం ఉదయం 04.00 గంటలకు బస్సు బయలుదేరి ముందుగా ద్వారకాతిరుమల వెళ్లి అక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకుని , తర్వాత వాడపల్లి వెళ్లి అక్కడ స్వామి వారిని దర్శించుకుని, తర్వాత అన్నవరం వెళ్లి అక్కడ శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని తిరిగి రాత్రికి గన్నవరం చేరును. %జుఇజుతీవం% బస్ చార్జీ: రు 700 /- 2 ం 2 పుష్ బ్యాక్ సీట్లు గల అల్ట్రా డీలక్స్ బస్ చార్జీ: రు 850 /- ఒకే గ్రామం నుండి 35 మంది వున్నచో అదే గ్రామంలో ఎక్కించుకొని మరల అదే గ్రామంలో దించబడును.డిపో మేనేజర్ తెలిపారు.

ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక 25వ వార్డు పెద్దఏరికపాడులో గత కొన్ని రోజులుగా ఉన్న వాటర్ పైపు లీక్ సమస్యను సామాజికవేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) తన వారియర్ సభ్యులతో కలసి చేసిన నిరసనకు స్పందించిన అధికారులు సోమవారం మరమ్మతలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్‌కె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పెదఏరికపాడు వార్డులోని ప్రధాన వాటర్ పైప్ లీకేజ్ అయ్యి, త్రాగునీరు రోడ్ల మీద రావడం వల్ల, రోడ్లు గుంతల మయం కావడంతో మున్సిపల్ అధికారులకు తెలియజేయగా వెంటనే స్పందించి వాటర్ పైపును మరమ్మతులు చేయడం అభినందనీయమాన్నారు. ప్రతేకంగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణకు ప్రతేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారియర్స్ షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్ ,మట్ట జగదీష్, చరణ్ తేజ్, నాగసాయి, లంకా రాంబాబు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయుల చేయూత

విశాలాంధ్ర-చల్లపల్లి : నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న చల్లపల్లి మండలం ఎంఆర్సి లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు చల్లపల్లి మండల ఉపాధ్యాయులు తమవంతు చేయూతనందించారు.చల్లపల్లి మండలంలోని ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన లక్ష రూపాయల నగదును మండల విద్యాశాఖ అధికారి పి. వెంకటేశ్వరావు ద్వారా ఉద్యోగులకు అందజేశారు. తమ పాఠశాలలకు సేవలు అందిస్తూ వేతనాలు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్న చిరుద్యోగులకు మేమున్నామంటూ తమ వంతు చేయుతనిస్తూ భరోసా కల్పించిన చల్లపల్లి మండల ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. ఉపాధ్యాయుల సామాజిక స్పృహ ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నేతలు కైతేపల్లి దాస్,దేవరపల్లి సురేష్ బాబు,కమ్మిలి రవీంద్రప్రసాద్,చింతల శ్రీనివాస్, పి.దుర్గాప్రసాద్,ఎస్. యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

విశాలాంధ్ర అవనిగడ్డ : నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హక్కుల సాధనకు అహింస పోరాటం చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు చరిత్ర సృష్టించారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు వారి సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరసన దీక్షలు సోమవారం 7 వరోజుకు చేరాయి. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన జగన్‌మోహన్‌రెడ్డి నియంతలను ఆదర్శంగా తీసుకుని పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా నిరంకుశ పాలన కొనసాగిస్తున్న ఎకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒక వైపు అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలియచేస్తూ సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం అధికారులను పెట్టి తాళాలు పగులకొట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్‌వాడీ కార్యకర్తల హక్కులను, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ పోరాటంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఖచ్చితంగా విజయం సాధిస్తారని, లేకుంటే మూడు నెలల పాటు జగన్ స్పందించకపోతే టిడిపి, జనసేన ప్రభుత్వాలు రాగానే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండల వెంకట్రామ్ అంగన్‌వాడీ కార్యకర్తల యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన యడ్లపల్లి రామ్ సుధీర్

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనసేన పార్టీ నాయకుడు రామ్ సుధీర్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నేత రామ్ సుధీర్ తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు మంత్రి జోగి రమేష్ జనసేన పార్టీ నాయకుడు రామ్ సుదీర్ ను పరిచయం చేశారు. రామ్ సుధీర్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ సుధీర్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా శక్తివంచను లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అడుగుజాడల్లో పెడన నియోజవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తానన్నారు. జోగి రమేష్ ను పెడన నియోజవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తనవంతుగా పాటుపడతానని పేర్కొన్నారు.కాపు సామాజిక వర్గ సంక్షేమం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, కాపుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా కాపుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి అంతగా పాటుపడలేదని తెలిపారు. కాపు నేస్తం పథకం ద్వారా లక్షలాదిమంది కాపు మహిళలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మెజార్టీ కాపు సామాజిక వర్గం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రామ్ సుధీర్ పేర్కొన్నారు. రామ సుధీర్ తో పాటు జనసేన పార్టీలో చేరిన వారిలో యడ్లపల్లి లోకేష్, మద్దాల పవన్, సింగంశెట్టి అశోక్, తోట జగదీష్, పోలగాని లక్ష్మీనారాయణ, తోట సుధీర్, కోతారి మల్లిబాబు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కన్నుల విందుగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-మోపిదేవి : శ్రీ సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాల్లో భాగంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవం సోవ వారం కన్నుల విందుగా జరిగింది: స్వామివారి మార్గశిర షష్టి మహోత్సవాల్లో భాగంగా సోమవారం మార్గశిర శుద్ధ షష్టి పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికపై స్వామి, అమ్మవార్లను ఆశీనులను గావించారు. దేవాదాయశాఖ, చల్లపల్లి రాజా వంశీయుల తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు శ్రీ స్వామి, అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలను అర్చకులకు అందజేశారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, వేదపండితులు కొమ్మూరు ఫణి కుమార్ శర్మల నేతృత్వంలో అర్చక బృందం వేదవ ంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం జరిపారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా 310 మంది దంపతులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. మంగళధారణలో భాగంగా మంగళ సూత్రాలను భక్తులకు ప్రదర్శించగా, జయజయ హర్షధ్వానాల నడుమ కళ్యాణ ఘట్టం పూర్తి గావించారు. ఆలయ ఈవో ఎన్.ఎస్.చక్రధరరావు ఆధ్వర్యంలో ఎస్టేట్ దేవాలయాల ఉద్యోగులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.కళ్యాణ ఘట్టం పూర్తి గావించారు. ఆలయ ఈవో ఎన్.ఎస్. చక్రధరరావు ఆధ్వర్యంలో ఎస్టేట్ దేవాలయాల ఉద్యోగులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అంగరంగ వైభవంగా షష్టి పూజ ఉత్సవాలు

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణం బ్రహ్మపురంలో షష్టి పూజ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు 21 వ వార్డులో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుట్ట దగ్గర మేడక. నాగ నవీన్, సుమతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుట్టలో పాలు పోసి పూజా కార్యక్రమాలు నిర్వహించి లోక సంరక్షణార్థం పరమశివుని తేజస్సు నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు అవతరించిన రోజే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలని భక్తులు కొనియాడారు. పూజా కార్యక్రమాల అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్త బృందం 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

ప్రజా కంటక పాలన అంతానికి సూచిక . బొడ్డు

విశాలాంధ్ర-పెడన : యువగళం పాదయాత్ర ప్రజా కంటక పాలన అంతానికి సూచికని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. ఈ మేరకు సోమవారం పాదయాత్ర ముగింపు సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో లోకేష్ పాదయాత్ర ఒక చారిత్రాత్మకమైన పాదయాత్ర అని ఆయన అన్నారు. 226 రోజులపాటు 2100 గ్రామాలలో 97 నియోజకవర్గాలలో 3,132 కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల తో పాటు అనేక సామాజిక వర్గాల సమస్యలను గుర్తించడం అయిందని అన్నారు. లోకేష్ పాదయాత్రతో, చంద్రబాబు నాయుడు పర్యటనలతో జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, (హన్ను) పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, శానాపతి అజయ్ కుమార్, కమ్మగంటి వెంకటేశ్వరరావు, బూసం. ఆనందరావు,పరసా. సూర్యనారాయణ, వెలికట్ల ప్రసాద్, పరసా. జితేంద్ర, జనసేన నాయకులు కూనపరెడ్డి రంగయ్య నాయుడు, వాసా. సాంబశివరావు, వేములవాడ జనార్ధన్, మహమ్మద్ హమీదుల్లా (గుబ్రాల్) పులి రవి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఆల్ ఇండియా ఫెంక్షనర్స్ డే

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆల్ ఇండియా ఫెంక్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆల్ ఇండియా పెంక్షనర్స్ డే ను పురస్కరించుకుని పెంక్షనర్స్ అసోసియేషన్ ఎం రామకృష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ మాజీ అధ్యక్షులు కె నాగేశ్వరరావు మాట్లాడారు. పెంక్షనర్స్ డే గురించి డి ఎస్ నకర కృషి అభినందనీయం అన్నారు. నేడు పెంక్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయ పత్రికా సంపాదకులు వై నేతాంజనేయ ప్రసాద్, కార్యదర్శి అబ్దుల్ అజీజ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె సుధాకరరావులు మాట్లాడారు. కోసాధికారి ఆర్ నాగేశ్వరరావు ఆర్థిక నివేదికను సమర్పించారు. 1 వ తేదినే పెంక్షన్ ఇవ్వాలని డి ఆర్ బకాయిలు వెంటనే ఇవ్వాలని తగ్గించిన క్వాంటమ్ ఆఫ్ పెంక్షన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యోగులైన బి ఘంటేశ్వరమ్మ, పి బేబి, సి హెచ్ విష్ణు వర్ధన్‌రావు, కె అరుణ ప్రసాద్, వేముల శేషగిరిరావు, ఎన్ వీరరాఘవయ్యలను దుసాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.